ఆగస్టు 2న 'చలో ఢిల్లీ
విజయవంతం చేయండి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మరమ్మతు పనులను అడ్డుకున్న భూ నిర్వాసితుడు..





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 213 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 31 జులై 2025

# స్థానిక విజయం లక్ష్యంగా
# కాంగ్రెస్ వ్యూహం

**బిసి రిజర్వేషన్ల బిల్లు**
**గట్టెక్కితేనే నెరవేరనున్న లక్ష్యం**
**పార్టీలో ఉత్సాహం నింపేందుకు**
**నేటి నుంచి మీనాక్షి పాదయాత్ర**





**రంగారెడ్డి,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):**

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్దం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్దం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే మిగతాది 2లో...

# ఉగ్రవాదం వీడితేనే
# పాక్‌కు సింధుజలాలు

**◆ కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్**
**◆సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి**
**◆నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన**
**◆నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య**



**న్యూఢిల్లీ,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# మరో ఎన్‌కౌంటర్...

**జమ్మూకశ్మీర్‌లో**
**ఇద్దరు ఉగ్రవాదులు హతం**
**పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్**
**ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు**
**ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం**


2లో.



# నింగిలోకి జిఎస్ఎల్వి-ఎఫ్6..

**నిసార్ ప్రయోగం సక్సెస్**

**శ్రీహరికోట,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయో గాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. నిసార్ ఉపగ్రహాన్ని మోసుకెళ్తున్న జిఎస్ఎల్వి-ఎఫ్6 రాకెట్ మిగతా2లో...

## రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్
# ఏర్పాటు

**కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు**
**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**



**హైదరాబాద్,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో విద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు- చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు- చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ మిగతా2లో...

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్


2లో.

## తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ


2లో.



# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

2లో.

**శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో**
**సిట్ అధికారులు సోదాలు**
**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు**

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

**భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ**
**భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు**
**భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ**


2లో.

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

### భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ

### భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు

### భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రష్యాను భారీ భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. రష్యా తీరంలోని కంచట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోవ్స్క్ తూర్పు దిశగా 136 కిలోమీటర్ల దూరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రతను 8.8గా గుర్తించారు. ఈ భూకంపం తీవ్రతతో రష్యాతో పాటు జపాన్, అమెరికా తీర ప్రాంతాలను సునామీ తాకింది. ఈ క్రమంలో భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఇన్‌కాయిస్ (ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్) స్పందించింది. భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలిపింది. ఈ మేరకు ఇన్‌కాయిస్ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టు చేసింది. "కంచట్కా తూర్పు తీరంలో 8.8 తీవ్రతతో భూకంపం వచ్చింది. అనంతరం సునామీ తాకింది. అయితే, దీని కారణంగా భారత్‌కు సునామీ ముప్పు లేదు. హిందూ మహాసముద్ర తీర ప్రాంతాలకు కూడా ఎలాంటి ముప్పు లేదు" అని ఇన్‌కాయిస్ తన ట్వీట్‌లో రాసుకొచ్చింది. ఇక, ఈ భూకంపం తర్వాత రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీరప్రాంతాలను సునామీ తాకింది. అమెరికాలోనూ హెచ్చరికలు ఇచ్చారు. హవాయి ద్వీపంలో అప్రమత్తత ప్రకటించారు.

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు

(మొదటి పేజీ తరువాయి)

నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# మరో ఎన్‌కౌంటర్..

### జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం

**న్యూఢిల్లీ,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ సెక్టార్‌లో ఈ రోజు ఉదయం చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరులను ఆపరేషన్ మహాదేవ్ ద్వారా హత మార్చిన రోజుల వ్యవధిలోనే ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం గమనార్హం. పూంచ్ సెక్టార్‌లోని జెన్ ప్రాంతంలో కంచె వెంబడి బుధవారం ఉదయం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు వెంటనే కాల్పులు జరిపాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది. కాగా, సోమవారం ఉదయం దాచిగామ్ నేషనల్ పార్క్ సమీపంలో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో పహల్గాం దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు.

# నింగిలోకి జిఎస్‌ఎల్‌వి-ఎఫ్6..

(మొదటి పేజీ తరువాయి)

విజయ వంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిసార్ ఉపగ్రహాన్ని అనుకున్న సమయంలో నిర్ణీత కక్ష్యలోకి జిఎస్‌ఎల్‌వి-ఎఫ్6 ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగం కోసం 27 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ జరిగింది. 'నిసార్' భూమిని అత్యంత ఖచ్చితత్వంతో స్కాన్ చేయగలగే శాటిలైట్. దీని బరువు 2,393 కిలోలు. ఇస్రో, నాసాలు సంయుక్తంగా ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. 12 రోజుల్లో భూమిని నిసార్ మ్యాపింగ్ చేయగలదు. ఈ శాటిలైట్ డేటా కోసం 80 సంస్థలు ఒప్పందాన్ని చేసుకున్నాయి. ఈ శాటిలైట్‌లో 12 మీటర్ల ప్రత్యేక రాడార్ యాంటినా ఉంది. నిసార్ హై రెజిల్యూషన్ ఫోటోలను అందిస్తుంది. ఈ ఏడాదిలో నిసార్ సేవలు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. భూమిని పరశీలించేందుకు నిసార్‌లో స్వీప్‌సార్ టెక్నాలజీని పొందుపరిచారు. అడవులు, పర్వతాలు. మంచు ప్రాంతాలపై ఇది రీసెర్చ్ చేయనుంది.

# తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ

**తమిళనాడు,30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ నటి, బిజెపి నాయకురాలు ఖుష్బూ కు పార్టీలో కీలక పదవి దక్కింది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో పార్టీ ఆమెను రాష్ట్ర బిజెపి ఉనాధ్యక్షురాలిగా నియమించింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అంగీకారంతో కొత్త కార్యవర్గాన్ని నియమించినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు నయనార్ నాగేం ద్రన్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14 మంది నియమి తులు కాగా జాబితాలో ఖుష్బూకు చోటు దక్కింది. అలాగే బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నాగేంద్రన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఖు ష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, బిజెపి జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలిగా ఉన్నారు.

# గొర్రెల స్కామ్‌లో మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్,30(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సంచలనం రేపిన గొర్రెల పంపిణీ స్కామ్ కేసులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ గుండమరాజు కల్యాణ్ కుమార్‌ను ఇడి అధికారులు బుధవారం తమ అదుపులోకి తీసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 700 కోట్ల గొర్రెల పంపిణీ స్కామ్‌లో మనీ లాండరింగ్ జరిగిందన్న ఫిర్యాదులపై ఇడి సోదాలు నిర్వహించింది. హైదరాబాద్‌లో ఎనిమిది చోట్ల ఇడి సోదాలు చేపట్టింది. ఈ సోదాలలో కల్యాణ్ ఇంట్లో ఇడి అధికారులు పెద్ద మొత్తంలో నగదు , పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు లెక్కించడానికి నోటు లెక్కింపు మెషీన్లను కూడా వినియోగించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కల్యాణ్ కుమార్ ఓఎస్డీగా ఉన్న సమయంలో గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఇతర అధికారులు , మధ్యవర్తులతో కలిసి అతను నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం 2017లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గొర్రెలను సబ్సిడీ రేట్లతో అందించింది. అయితే, ఈ వ్యవహారంలో భారీ అవినీతి జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఎసిబి దర్యాప్తు చేపట్టింది. వారి ప్రాథమిక దర్యాప్తులో ఈ స్కామ్‌లో దాదాపు రూ. 700 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్లు వెల్లడైంది. నకిలీ బ్యాంకు ఖాతాలు, షెల్ వెండర్ల ద్వారా నిధులు మళ్లించినట్టు తేలింది.

# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

**శంషాబాద్,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు జరుపుతూ ఈరోజు వేకువజామున భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి సూచనల మేరకు 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తం ఇచ్చిన సమాచారం ఆధారంగా శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఏ1 రాజ్ కెసిరెడ్డి ఆదేశాల మేరకు ఏ40 వరుణ్, ఏ12 చాణక్య ఈ రూ.11 కోట్లు దాచినట్లు సిట్ విచారణ సందర్భంలో



అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. నిందితుల సమాచారంతో సిట్ అధికారులు హైదరాబాద్ నగరంలో పది ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు.

**విజయవాడ సిట్ కార్యాలయానికి వరుణ్ పురుషోత్తం**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఏ40గా ఉన్న వరుణ్ పురుషోత్తంను విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన ఆయనను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి గ్యాంగ్‌లో వరుణ్ పురుషోత్తం కీలక వ్యక్తి. ఆయనపై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో మద్యం కుంభకోణానికి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ శివారులో పట్టుబడిన రూ. 11కోట్ల నగదును విజయవాడకు చేర్చారు. మరింత సమాచారం కోసం వరుణ్ పురుషోత్తంను సిట్ అధికారులు విచారిస్తున్నారు.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేవాల మేరకు సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందని అన్నారు. డిస్కమ్‌ల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డిస్కమ్‌ల పునరవ్యవస్తీకరణతో పాటు- విద్యుత్ సంస్థలపై ఇప్పుడు ఉన్న రుణ భారం తగ్గించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 10 శాతం వరకు వడ్డీ పై తీసుకున్న రుణాలతో డిస్కమ్ లు డీలా పడ్డాయని.. ఈ రుణాలను తక్కువ వడ్డీ ఉండేలా రీ స్ట్రక్చర్ చేసుకోవా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలతో పాటు- ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ఎ÷-లాంట్స్ ఏర్పాటు- చేయాలని, జిల్లాలవారీగా అనువైన భవనాలను గుర్తించే బాధ్యతను ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగించాలని అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎండీ హరీష్, సీఎండీ ముషారఫ్, సీఎండీ వరుణ్ రెడ్డి, సింగరేణి సీఎండీ బలరాం, అనిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి:ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఏక్ పోలీస్ విధానం తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏక్ పోలీస్ విధానం అమలుచేయాలని కానిస్టేబుళ్లు గతంలో నిరసన తెలిపారని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏక్ పోలీసు విధానం కావాలని ఆందోళన చేసిన పదిమందిని పోలీసు ఉన్నతాధికారులు డిస్మిస్ చేశారని అన్నారు. కానిస్టేబుళ్లు తల్లిదండ్రులకు, భార్య, పిల్లలకు దూరంగా ఉండి తెలంగాణ స్పెషల్ పోలీసులు పని చేశారని అన్నారు. స్పెషల్ పోలీసులకు నెలకు ఎనిమిది రోజులు లీవ్ ఉండేదని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక నెలకు నాలుగు రోజులు మాత్రమే సెలవు ఇస్తామని చెప్పారని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కు కానిస్టేబుల్స్‌ను పిలిపించి మాట్లాడలేదని, ఎలాంటి విచారణ లేకుండా పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను డిస్మిస్ చేశారని ఆరోపించారు. పోలీసు శాఖ మిగతా శాఖలకంటే



విభిన్నంగా పనిచేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. డిస్మిస్ అయిన పదిమంది కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయలేదని, పోలీసు ఉన్నతాధికారులను దూషించలేదని అన్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 39 మంది స్పెషల్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో 50 వేల పోలీసు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్ శ్రీమంతులు కాదన్న ఆయన పది కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. తెలంగాణ పోలీసు శాఖకు కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, కమాండ్ కంట్రోల్ రూమ్ ను కేసీఆర్ హయాంలోనే కట్టారని అన్నారు. కానిస్టేబుళ్లను ముందుపెట్టి రాజకీయాలు చేయాలనే ఆలోచన బిఆర్ఎస్‌కి లేదని అన్నారు. **డిస్మిస్ అయిన కానిస్టేబుళ్ల కుటుంబాలు కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటి..?** ప్రభుత్వం డిస్మిస్ చేసిన కానిస్టేబుళ్ల కుటుంబాలను కేటీఆర్ కలిస్తే తప్పు ఏమిటని ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. రూల్స్ ఎగ్జామిన్ చేసి డిస్మిస్ చేసిన పదిమంది స్పెషల్ కానిస్టేబుళ్లను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్పెషల్ కానిస్టేబుల్స్‌పై ఎక్కడ క్రిమినల్ కేసులు బుక్ కాలేదని, రేవంత్ రెడ్డి ప్రతిదాన్ని రాజకీయకోణంలో చూడవద్దని హితవు పలికారు. గర్భిణీ స్త్రీలు సైతం స్పెషల్ కానిస్టేబుల్స్ కోసం రోడ్డు ఎక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో సమస్యలు ఉన్న ప్రతి ఉద్యోగి తెలంగాణ భవన్‌కు రావాలని ఆయన కోరారు.

# ఐదు రోజుల్లో రైతులకు 500 రూపాయల బోనస్

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 16 లక్షల మంది లబ్ధిదారులని పొందుపరిచామని వెల్లడించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఆరువేల పైచిలుకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. సున్నా వడ్డీతో 65 లక్షల మంది మహిళలకు రూ. 25 వేల కోట్ల రుణాలు ఇచ్చామని చెప్పారు. గతంలో డ్వాక్రా గ్రూప్ సభ్యురాలుగా 18 సంవత్సరాలు ఉన్న మహిళలకు మాత్రమే అవకాశం




ఇచ్చేవారని.. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులకు అవకాశం ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలకే తగ్గిస్తూ 60 సంవత్సరాల వయసుని 65వ సంవత్సరాలకు పెంచుతూ జీవో ఇచ్చిందని తెలిపారు. కోటి మంది మహిళలని కోటీ-శ్వరులు చేయటమే మన ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఐదువేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించటం లేదని.. ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదన్నారు. పేదల ఇంటి పెద్ద కొడుకు లా తాను ప్రజలతో ఉంటానని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

**• హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**





**హన్మకొండ జులై 30(పిసిడబ్ల్యు న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణం లోని పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వాటి పురోగతి గురించి, పనులు పూర్తి చేయడంపై లబ్ధి దారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సుష్మ, వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగే విధంగా, బిల్లుల చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా నడికూడ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ఎన్‌సిసి క్యాంప్ నందు డ్రోన్ శిక్షణ





**హన్మకొండ జులై 30(పిసిడబ్ల్యు న్యూస్):** 4 వ తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రాన్ ఎన్ సి సి వరంగల్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి వచ్చే నెల 2 తేదీ వరకు ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ కాకతీయ యూనివర్సిటీ మైదానంలో ఎన్ సి సి క్యాంపు నిర్వహించడం జరుగుతున్నది ఇందులో డిప్యూటీ డైరెక్టరేట్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 07 గ్రూపులకు సంబంధించి దాదాపు 200 మంది ఎన్ సి సి క్యాండేట్స్ 9 విభాగాల్లో ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఎన్ సి సి క్యాడట్స్ కి డ్రోన్ వినియోగం నందు శిక్షణ, రక్షణ రంగంలో వాటి ఉపయోగాలు, సాంకేతిక పరిజ్ఞానం లాంటివి తర్ఫీదు ఇచ్చి పోటీలు నిర్వహించి విద్యార్థులను తదుపరి క్యాంపులకై ఎంపిక చేయడం జరుగుతుంది. అలాగే డ్రిల్ నందు శిక్షణ ఇచ్చి ఆ విభాగం నుండి కూడా పోటీలు నిర్వహించి క్యాండేట్స్ ని ఎంపిక చేయడం జరుగుతుంది తదుపరి ఎంపిక అయ్యిన క్యాండేట్స్ ఆల్ ఇండియా యువసేన లాంటి జాతీయ క్యాంపులలో పాల్గొనే అవకాశం వస్తుందని క్యాంప్ నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంపు 4 తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రోన్ ఎన్ సి సి వరంగల్ కామాండింగ్ ఆఫిసర్ వింగ్ ఆశిష్ భాస్కర్ ధనకే ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. శిక్షణ, పర్యవేక్షణ, లో భాగంగా కల్నల్ అమిత్ పాండే వింగ్ కమాండర్ వి. కె ఆర్య లెఫ్టినంట్ కమాండర్ గణేష్ శిక్షకుడు సుమిత్ కిషన్ తమ విధులు నిర్వర్తిస్తున్నారు. క్యాంపు అడ్జడెంట్ గా జె డబ్లు ఓ శర్మ ఏరో మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ శ్యామ్, వెపన్ ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్ సర్జెంట్ ఫణింద్ర, అలాగే, జి సి ఐ సీతల్ రాణా క్యాంపునకు సంబందించిన విధులు నిర్వహిస్తున్నారు.

# పేదల గుడిసెలను కూల్చిన వారిపై కేసు నమోదు చేయాలి

**• డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**





**హన్మకొండ జులై 30(పిసిడబ్ల్యు న్యూస్):** గీసుకొండ మండలం లోని మొగిలిచర్ల శివారులో గల పోగుల ఆగయ్య నగర్ లో మునిసిపల్, పోలీస్ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పేదల గుడిసెలను కూల గొట్టటం జరిగిందని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్య తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం గుడిసెలు కూల్చివేసిన సంఘటన స్థలాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ అక్రమంగా గుడిసెలను కూల్చివేయడం వలన పేదలకు బియ్యం, పప్పు, ఉప్పు, మంచాలు, వస్త్రాలు, బీరువా పదివేల రూపాయల నగదుతో పాటు, లక్షల ఆస్థి నష్టం జరిగిందన్నారు. ఈ గుడిసెల పక్కన అధికార పార్టీ నాయకులకు చెందిన విలువైన భూములు ఉండడం చేత అధికారులు కబ్జాదారులకు, అధికార పార్టీ నాయకులకు మద్దతుగా గుడిసే వాసులను ఖాళీ చేయాలని బెదిరించి, భయ భ్రాంతులకు గురిచేస్తూ, గుడిసెలను తొలగించడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద వెంటనే గుడిసెలను సందర్శించాలని బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే ఆ ప్రదేశంలో పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల నాయకులు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ మాదాసి సురేష్, బిసి జనధికార రాష్ట్ర నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్, నాయకులు పోత సునీత, మాదాసి సుదర్శన్, మాజీ సర్పంచ్ దొంగల రమేష్, గుడివాసులు గాజు కళమ్మ, గణిపాక రేణుక, రజిత, కవిత, సరోజన, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించాలి: సిఐ మచ్చ శివకుమార్



**హన్మకొండ జులై 30(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ స్టేషన్ పరిధిలో ఉన్న వైన్ షాప్స్ మరియు బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులతో బుధవారం పోలీస్ స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బార్ అండ్ రెస్టారెంట్ మరియు వైన్ షాప్ యజమానులు వారికి పర్మిషన్ ఉన్న టైంలోనే షాపులు తెరవాలని ఎవరైనా సమయపాలన పాటించకుంటే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, అదే విధంగా వైన్ షాపు మరియు బార్ షాపుల ముందు ఎవరు బహిరంగంగా మద్యం సేవించకుండా, వాహనాలు సరైన క్రమంలో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది, షాప్ లలో ఉండే సీసీ కెమెరాలు పని చేసే విధంగా చూసుకోవాలని తప్పని సరిగా రెండు కెమెరాలు రోడ్డు వైపు ఉండేటట్లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.

# స్పాట్ అడ్మిషన్లు వినియోగించుకోవాలి: నరేందర్ కుమార్



**యాచారం, జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలురు) 2025–26 విద్య సంవత్సరానికి సీఈసీ, అకౌంటింగ్, టాక్సేషన్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్, ఒకేషనల్ కోర్సులో మొదటి సంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకై జులై 31వ స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్ నరేందర్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన పూర్తయ్యాక, అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. మార్చి 2025 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు వచ్చిన మార్పుల ఆధారంగా అవకాశం ఇస్తామని అన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్, టిసి, బోనో ఫైడ్, క్యాస్ట్, ఇన్కమ్, ఎస్ ఎస్ సి మెమో, ఆధార్ కార్డు, వీటితోపాటు జిరాక్స్ రెండు సెట్స్, తీసుకొని రావాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు.

# ఆగస్టు 2న 'చలో ఢిల్లీ విజయవంతం చేయండి

**• రాష్ట్ర లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్**




**వరంగల్ జిల్లా ప్రతినిధి, జూలై 30 (పిసిడబ్ల్యు న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర లీగల్సేల్ అధికార ప్రతినిధి వేముల రమేష్, వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ హాల్లో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 2న న్యూఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ ఏ ఐ సి సి లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ సింఘ్వి ఆధ్వర్యంలో జరగనున్న రాజ్యాంగ సవాళ్లు పై జాతీయ సదస్సు ను విజయవంతం చేయాలనీ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గతో పాటు అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ హాజరు కానున్నారని అందుకు గాను తెలంగాణ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా నుండి న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ కోకొండ రమేష్, రాష్ట్ర కన్వీనర్లు ముదసిర్ అహ్మద్ కయ్యుమ్,పోషిని రవీందర్, రాజోజు వేణుగోపాల్,కునూరు రంజిత్ గౌడ్, రాష్ట్ర వైస్ చైర్మన్లు నల్ల మహాత్మా, తోట రాజ్ కుమార్, నిమ్మని శేఖర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్,తో పాటు సీనియర్ నాయకులు పసుల యాక స్వామి,, గునిగంటి శ్రీనివాస్, రఘుపతి, హరి హర కుమార్, అరుణ్ ప్రసాద్, సూరం నరసింహ స్వామి, దయాన్ శ్రీనివాసన్, శ్రీనాథ్, గంప వినోద్ కుమార్, మహేందర్, రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**• వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హన్మకొండ జులై 30, (పిసిడబ్ల్యు న్యూస్):** పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన, ఇ. రాజు, వి. జయకుమార్, బి. రాజమౌళి, పి. సారయ్య, యం. నరేంద్ర చారి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, పారిశుద్ధ్య నిర్వహణ పనులపై ఏసిఎల్‌బి పర్యవేక్షణ: సుష్మ కమిషనర్





**పరకాల,జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పురపాలక సంఘం పరకాల యందు ఇందిరమ్మ పథకం పై మంజూరు కాబడిన ఇండ్ల నిర్మాణాల దశలను, నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను కలిసి క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిమిత్తం బుధవారం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఏ. వెంకటరెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిఎల్‌బి లబ్ధిదారులను కలిసి సలహాలు సూచనలు అందించడం జరిగింది. అలాగే ఈ యొక్క పర్యటనలో పట్టణంలో 4,16 వార్డుల్లో పర్యవేక్షిస్తూ పారిశుద్ధ్య నిర్వహణపై వారి కార్యక్రమాలపై ఆయా కాలనీ ప్రజలతో చర్చించడం జరిగింది. అనంతరం కార్యాలయంలో సమావేశమై అవగాహనపరిచి నిర్మాణం వేగవంతం చేయుటకు ఉద్యోగ సిబ్బంది కృషి చేయాలని పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఫాగింగ్, స్ప్రేలను క్రమం తప్పకుండా వారానికి ఒకరోజు చొప్పున ప్రతి కాలనీలో నిరంతరంగా నిర్వహించాలని సలహాలు సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తో పాటు ఆర్డిఓ నారాయణ, కమిషనర్ సుష్మ, మునిసిపల్ ఏఈ రంజిత్, వార్డ్ ఆఫీసర్లు, సానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ డ్యూటీ మీట్‌కు సర్వం సిద్ధం: వరంగల్ సీపీ



**హన్మకొండ జులై 30(పిసిడబ్ల్యు న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూర్ పిటిసి వేదికగా నేటి నుండి మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 20 25 నిర్వహణకు సర్వం సిద్ధమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. డ్యూటీ మీట్ ఏర్పాట్ల పై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణ ఇక్కడికి వచ్చిన అతిధులకు వసతి భోజన ఏర్పాట్ల పై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: కలెక్టర్ పమేలా సత్పతి...







**చొప్పదండి,జులై 30, (పిసిడబ్ల్యు న్యూస్):** రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ కార్డులు అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం చొప్పదండిలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 78 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు, చొప్పదండి నియోజకవర్గం నాలుగు వేల కార్డులను అందిస్తున్నామని ఉన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల కాలంలో 60,000 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, పలువురికి కల్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ కపుల్స్ కరీంనగర్ సేవా కార్యక్రమాలు




**గంగాధర, జులై 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి బోడ సాయి సూర్య ప్రకాష్ జన్మదిన పురస్కరించుకొని మాకు సేవలందించిన మా షాప్ ఈశ్వర్ పేపర్ మార్ట్ కరీంనగర్ లో పనిచేస్తున్న ఒక అతనికి నిత్యవసర వస్తువులు కొత్త బట్టలు అందజేయడం జరిగింది . జై వాసవి మాతాకీ జై.

# విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**గంగాధర, జూలై 30(పీసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం వెలిచాల అనుబంద గ్రామం అయిన గుడివెలుగులపల్లి గ్రామంలో నీలకంఠ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమంలో పాల్గోన్నగౌరవ చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సదస్సు పోస్టర్ ఆవిష్కరణ...

● హుజురాబాద్‌లో ఒక రోజు వర్క్ షాప్‌ను విజయవంతం చేయండి ● తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు...



**కరీంనగర్,జూలై30(పీసీడబ్ల్యూ న్యూస్):** మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 9,10వ తేదీల్లో నిర్వహించే ఒక రోజు ఆధ్యాత్మిక సదస్సు (క్రియాశీలక వర్క్ షాపును) విజయవంతం చేయాలని తహఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియోద్దీన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. హుజురాబాద్ పట్టణంలోని జామియా మస్జిద్ ఆవరణలో ఈఆధ్యాత్మిక సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతను ఇస్లాం నుంచి తప్పుదారి పట్టించి, ముస్లిం విద్యావంతులను ప్రలోభాల గురిచేసే ఇస్లాం వ్యతిరేక వర్గాల నుంచి మేల్కొకొలపడనికి, ముస్లిం సమాజాన్ని అప్రమత్తం చేయడానికి, ఈమాన్ విశ్వాసాన్ని సురక్షితంగా ఉంచడానికి ఈ వర్క్ షాపు ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఇస్లాంలో ప్రవక్తల పరంపర ముగింపు..ముస్లిం యువత మేలుకొలుపు అనే అంశంపై వర్క్‌షాప్ ను, ఆగస్టు 9వ తేదీ శనివారం సాయంత్రం అసర్ నమాజ్ నుంచి మొదలై ఆగస్టు10వ తేదీ ఆదివారం ఇషా నమాజ్ వరకు కార్యక్రమం హుజురాబాద్ జామియా మస్జిద్ లో నిర్వహించబడుతుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో, ప్రస్తుత యుగంలో విశ్వాసాన్ని ప్రేరేపించే ప్రలోభాలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా ఫిత్నా ఖాదియానీ, ఫిత్నా షకిలిత్, ఫిత్నా ఫయాజిత్, ఫిత్నా గోహర్ షాహి, ఫిత్నా ముంకరీన్ హదీస్, ఫిత్నా ఇంజనీర్ మహమ్మద్ అలీ మీర్జా అనే వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా, ప్రస్తుత సమాజంలో ఇస్లాం పేరుమీద చేస్తున్న ఇస్లాం వ్యతిరేక దురాఘతాలను ముస్లిం సమాజానికి, యువతకు, విద్యావంతులకు కూలంకషంగా వివరించడానికి ఈ వర్క్ షాపును ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల్లో మతభ్రష్టత్వం గురించి మాట్లాడే ప్రముఖ పండితులు ఈ మతభ్రష్ట ప్రలోభాల నుండి తమ విశ్వాసాన్ని ముస్లింలు ఎలా కాపాడుకోవాలో పూర్తిస్థాయిలో వివరిస్తారన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండవసారి హుజురాబాద్ వేదికగా ఈబృహత్తర అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ముఫ్తీ ఘియాస్ తెలిపారు. ముస్లింల విశ్వాసాలను రక్షించడం, ప్రలోభాలకు గురై ఈమాన్ నుంచి ముస్లింలు ఏవిధంగా వైదొలుగుతున్నారో.. ప్రజలకు తెలియజేయడం ఈ వర్క్ షాప్ ముఖ్యఉద్దేశ మన్నారు. మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ కమిటీ, ముస్లిం సోదరులందరూ, ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, వీనవంక, చల్లూర్, శంకరపట్నం, ఎల్కతుర్తి, ఇల్లందకుంట, సైదాపూర్, చిగురుమామిడి హుస్నాబాద్ ప్రాంత ముస్లిం ఉపాధ్యాయులు, విద్యావంతులైన యువకులు, ఐటి, ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, వైద్యులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, మీ విశ్వాసం, ప్రస్తుత, భవిష్యత్ తరాల ఈమాన్ ను, ఇస్లాంను పరిరక్షించే ఈ బృహత్తర యజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కమిటీ సభ్యులు హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, కలీమ్ షరీఫ్, అబ్దుల్ రాఫె, తౌహీద్, మౌలాన షేక్ నయిమ్ హుస్సామి ముఫ్తి షాకిరోద్దీన్, హాఫిజ్ ఇమ్రాన్ బేగ్, హాఫిజ్ ఫహీం, మౌలాన సోహెల్, మౌలాన నజీర్ ఖురేషి, మౌల్వీ ఫయాజ్ పాల్గొన్నారు.

# గురుకుల సెక్రెటరీ అలగు వర్షిణీని సస్పెండ్ చేయాలి

వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు




**ఖమ్మం, జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పట్ల బాధ్యతరహితంగా గురుకులాల్లోని విద్యార్థినులను మీరేమైనా ఉన్నత కుటుంబాల నుండి వచ్చినవారా... బెల్లు కొట్టగానే మీ చేతుల్లోకి అన్నం రావడానికి అంటూ అవహేళనగా మీ మరుగుదొడ్లు కడుక్కోవాలి, మీ ఇంట్లో కొడుక్కోరా అంటూ అహంకారంగా, అవమానకరంగా మాట్లాడిన ఎస్సీ గురుకుల సెక్రెటరీ అలగు వర్షిణీ ని సస్పెండ్ చేయాలని ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యూ-జార్జిరెడ్డి, పిడిఎస్యూ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన వామపక్ష విద్యార్థి సంఘాల విలేకరుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటుకల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జార్జిరెడ్డి పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు మందా సురేష్, పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ లు మాట్లాడుతూ... పేద, బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ వారి ఉన్నత చదువులకు పాటు పడాల్సిన గురుకులాల సెక్రెటరీ ఐఏఎస్ అధికారిని అలగు వర్షిణీ ఖమ్మం జిల్లా గురుకులాల సందర్శనకు వచ్చిన సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాలు గురుకులాల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళితే కనీసం బాధ్యత గల అధికారిగా వినతిపత్రం తీసుకోకుండా రెండు చోట్ల కూడా తప్పించుకొని పారిపోయి అహంకారం ప్రదర్శించారని విద్యార్థి సంఘాల నేతలు మండి పడ్డారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభంలోనే గురుకులాల్లో చదువుకొనే దళిత, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థినులను ఉద్దేశించి బాత్రూంలను కడుక్కోలేరా, మీరేమైనా ఉన్నత కుటుంబాల నుండి వచ్చారా... బెల్లు కొట్టగానే మీ వద్దకు అన్నం రావడానికి అని అహంకారంగా మాట్లాడారని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు అనేక సమస్యలతో తాండవిస్తుంటే, సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతుంటే అలాంటి గురుకులాలను పట్టించుకోవాల్సింది పోయి, సమస్యలను వినకుండా, ఒక ఐఏఎస్ అధికారిగా బాధ్యతగా రహితంగా విద్యార్థి సంఘాల పట్ల అహంకారం ప్రదర్శించడాన్నీ వామపక్ష విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించారు. గురుకులాల్లో గత 15 సంవత్సరాలుగా నిస్వార్థంగా అతి తక్కువ జీతాలతో పని చేస్తున్న గురుకుల కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎసిటీ సిబ్బందిని వారి పనిని పరిశీలించి జీతాలు పెంచాల్సింది పోయి నిర్దాక్షిణ్యంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారిని తొలగించడం దారుణమన్నారు. గురుకుల విద్యార్థులు ఉన్నతి కోసం పనిచేసిన వారి కుటుంబాలు నేడు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గురుకులాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, విద్యార్థినులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో విద్యార్థుల సంఖ్య సగానికి సగం పడిపోయిందని దానికి కారణం గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి అని విమర్శించారు. గురుకుల విద్యార్థుల ఉన్నత, మెరుగైన చదువుల కోసం పాటుపడాల్సిన సెక్రటరీ వాటిని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. సెక్రటరీ చేస్తున్న అహంకార పనులకు వ్యతిరేకంగా గురువారం జిల్లా, నియోజకవర్గాల కేంద్రాల్లో గురుకుల సెక్రెటరీ అలగు వర్షిణీ దిష్టిబొమ్మ దగ్ధం ఉంటుంది అని, ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళనకు వెనకాడబొమనీ హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు త్రినాధు, మనోజు, అజయ్, లోకేష్, మనోజు, వెంకటేష్, జంపన్న వరుణ్, వెంకట్ పాల్గొన్నారు.

# మరమ్మతు పనులను అడ్డుకున్న భూ నిర్వాసితుడు..

● నిర్వాసితుడిని అడ్డుకున్న పోలీసులు...





**రామడుగు,జూలై30(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో భూనిర్వాసితుడిని పోలీసులు అడ్డుకున్న ఘటన మండల కేంద్రంలో జరిగింది. వివరాలలోకి వెళితే రామడుగు మండల కేంద్రానికి చెందిన మొగిలి కనకయ్య అనే రైతుకు సంబంధించిన వ్యవసాయ భూమి గత ఏడాది క్రితం రామడుగు షానగర్ గ్రామాల మధ్య ఉన్న వాగుపై నిర్మించిన నూతన బ్రిడ్జి తో రహదారి విస్తరణలో భాగంగా భూమిని కోల్పోయాడు. గత ఏడాది భారీ వర్షాల నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న పాత బ్రిడ్జి కూలిపోవడంతో రహదారి బంద్ కావడంతో రవాణా వ్యవస్థ నిలిచిపోయి ప్రజల నుండి తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలోచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకుని నూతనంగా నిర్మాణం పూర్తయిన బ్రిడ్జికి ఇరువైపులా మొగిలి కనకయ్య కదారి వీరయ్య అనే రైతులకు సంబంధించిన వ్యవసాయ భూమి భూ సేకరణలో కోల్పోవడంతో రైతులను ఒప్పించి నష్టపరిహారం ఇస్తానని ఎమ్మెల్యే సత్యం హామీ ఇచ్చారు. రోడ్డు నిర్మాణ పనులు తాత్కాలికంగా పూర్తి చేసి ఏడాది గడిచింది. గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న రోడ్డు గుంతలు పడడంతో బుధవారం మరమ్మతు పనులు చేపట్టడంతో మొగిలి కనకయ్య అనే రైతు పనులను అడ్డుకొని నిరసన తెలిపారు. దీంతో పోలీసులు వచ్చి రైతును అడ్డుకొని సముదాయించారు. ఈ సందర్భంగా రైతు కనకయ్య మాట్లాడుతూ గత ఏడాది క్రితం రహదారి విస్తరణ కోసం 30 గుంటల భూమిని కోల్పోయానని కానీ నేటి వరకు నష్టపరిహారం ఇవ్వకుండా అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరమ్మతు పనులను అడ్డుకున్నందుకు పోలీసులచే దౌర్జన్యంగా లాగి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికన్నా ఎమ్మెల్యే సత్యం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తనకు నష్టపరిహారం ఇప్పించాలని వేడుకున్నారు.

# డ్రైనేజీ జంక్షన్లపై వెంటనే జాలీలు ఏర్పాటు చేయాలి

● నగర మేయర్ గుండు సుధారాణి

● నగరంలో అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పలు డ్రైన్ల పరిశీలన

**హన్మకొండ జూలై 30 (పిసిడబ్ల్యు న్యూస్):** మురుగు కాలువల జంక్షన్ లపై వెంటనే మెష్ (జాలి) లు ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా పుర పాలికల్లో చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి వరంగల్ పట్టణంలోని పలు మురుగు కాలువల జంక్షన్ లను మురుగు నీరు నిలిచే ప్రాంతాలను మేయర్ గుండు సుధారాణి క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ నగరంలోని బట్టల బజార్ , కృష్ణ కాలనీ, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, డి మార్ట్ ముందు, చార్బోలి, ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ప్రాంతాల్లో మురుగు కాలువల జంక్షన్ లను, మురుగు నీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో దాదాపు 100 మురుగు కాలువ జంక్షన్ ఉన్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెష్ ఏర్పాటు చేయడంతో పాటు వరద నీరు సాఫీగా వెళ్లేలా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు. ఐసీసీసి కు మ్యాపింగ్ చేసి, క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలన్నారు. మురుగు కాలువలపై కల్వర్టులు లేని చోట తక్షణమే నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు మేయర్ వెంట సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిఈలు, ఏఈలు, సానిటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఎమ్‌డిఆర్ ఫౌండేషన్‌కు మరో అవార్డు

**● అవార్డు స్వీకరించిన ఎమ్‌డిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సూదన్**





**సంగారెడ్డి ప్రతినిధి జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ బాచుపల్లి ఎస్ వి ఎమ్ గ్రాండ్ హోటల్‌లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేమ్ చేంజర్ అవార్డు 2025 కార్యక్రమంలో ఎమ్‌డిఆర్ ఫౌండేషన్ కు గేమ్ చేంజర్ అవార్డు ను ప్రధానం చేసి, గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు సుధన్ సంస్థ తరపున అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు ప్రోత్సాహం, కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సహకారంతో ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ఫౌండేషన్ చేపట్టిన ముఖ్యమైన సేవలలో గుర్తు తెలియని మృతదేహాల దహన కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఆర్థికంగా బలహీనులైన విద్యార్థులకు విద్యా సహాయం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, అలాగే ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక, నిత్యావసర సరుకులు, మానసిక మద్దతు వంటి సేవలు ఉన్నాయి. ఈ అవార్డు మా సేవా కార్యక్రమాల పట్ల సమాజం చూపిన అంగీకారానికి నిదర్శనం. ఇది మా బాధ్యతను మరింత పెంచింది. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా ఉపయోగ సేవలతో ముందుకు సాగుతాం అని అన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు కొవ్వొత్తులతో నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**● సిగాచి పరిశ్రమ వైఖరికి పట్ల నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు**





**సంగారెడ్డి ప్రతినిధి జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాశమైలారం సిగాచి పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించి 30 రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశమైలారం పరిశ్రామిక వాడలో అత్యంత విషాదం ఈ దుర్ఘటన అని తెలిపారు. ఒక అగ్ని ప్రమాదంలో 54 మంది మరణించడం పెద్ద సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున మరణించిన కార్మికులు పరిశ్రమ స్టాఫ్ కు నివాళులర్పిస్తున్నానని వారి ఆత్మకు శాంతి చేకూరాలని తామంతా ప్రార్థిస్తున్నామని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి. నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఇస్తామన్నా కోటి రూపాయలు పరిశ్రమ కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇవ్వకపోవడం విచారకరమని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ హరీష్ రావు కేటీఆర్ ల స్ఫూర్తితో పోరాడుతుందని అన్యాయానికి గురవుతున్న బాధిత కుటుంబాలకు అండగా నిలిచి నష్టపరిహారం చెల్లించేలా పోరాడతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బిఆర్ఎస్వీ నాయకులు మేరాజ్ ఖాన్, మాణిక్ యాదవ్, రామకృష్ణ ముదిరాజ్, మొబైల్ అసోసియేషన్ సభ్యులు నరేందర్ రెడ్డి, అహ్మద్, భూపాల్, నర్సోత్తం రెడ్డి, దీపక్, ఎస్ ఆర్ కె యువసేన సభ్యులు ధన్ రాజ్, షకీల్, సల్మాన్, సాయి కుమార్, దుర్గా సాయి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ పర్యటన కోసం ముందస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి దామోదర





**సంగారెడ్డి ప్రతినిధి జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** అందోల్ నియోజక వర్గంలో ఆగష్టు 1, 2 వ తేదీలలో AICC తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటనను విజయవంతం చేయటం పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా క్షేత్ర స్థాయి లో ముందస్తూ ఏర్పాట్లను కార్యకర్తలతో కలసి పరిశీలించారు. AICC తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పర్యటన లో భాగంగా చేపట్టనున్న పాదయాత్ర లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున తరలివస్తున్న కార్యకర్తలకు అవసరమైన ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహా పరిశీలించారు. అందోల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను పరిశీలించారు. మీనాక్షి నటరాజన్ పర్యటనలో ఆగష్టు 2న అందోల్ పట్టణంలో నిర్వహించే శ్రమదానం కార్యక్రమ ఏర్పాట్లు, కార్యకర్తలతో ముఖాముఖీ సమావేశం ఏర్పాట్ల పై ముఖ్య నాయకులతో చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ మంత్రి ముఖ్య నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో pcc ఉపాధ్యాక్షులు సంగమేశ్వర్, ముఖ్య నాయకులు సురేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, మార్కెఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు డాకూర్ మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు చిట్టిబాబు, సత్యనారాయణ, శంకర్, యువనాయకులు పృథ్వి రెడ్డి, వినయ్ గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పటాన్ చెరువు సాకి చెరువు కట్టపై

# మహనీయుల విగ్రహాలు

**● పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి ప్రతినిధి జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా ఉన్న మహనీయుల విగ్రహాలను సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ మూలంగా రామచంద్రపురం తో పాటు పటాన్చెరు డివిజన్ పరిధిలోని రహదారి సమీపంలో గల మహనీయుల విగ్రహాలు వేరే చోటికి తరలించాల్సి వస్తుందని తెలిపారు. ప్రధానంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం, ప్రజా గాయకుడు గద్దర్, స్వామి వివేకానంద, కొండ లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ అమరవీరుల స్థూపం, చాకలి ఐలమ్మ, రాణా ప్రతాప్, సర్వాయి పాపన్న, చత్రపతి శివాజీ విగ్రహాలను సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోకి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇక్రిశాట్ పక్కన, చాచా నెహ్రూ విగ్రహాన్ని ఐబి సమీపంలోకి తరలించనున్నట్లు తెలిపారు. రహదారి విస్తరణలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ పట్లోల్ల ఆదిత్య రెడ్డి

**● జర్నలిస్ట్ కాలనీలో గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్యరెడ్డి**





**సంగారెడ్డి ప్రతినిధి జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ డాక్టర్ పట్లోళ్ల ఆదిత్యరెడ్డి బుధవారం నాడు జర్నలిస్ట్ కాలనీలో జరిగిన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. నరేష్ చారి వారి నూతన నివాస గృహ ప్రవేశానికి ప్రత్యేక అతిథిగా హాజరై, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ ఇల్లు ఒక్కరి కల కాదు, ప్రతి కుటుంబ సభ్యుడి ఆశ. ఇలాంటి పావన కార్యంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పరిసర ప్రజలతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకునే కార్యక్రమంగా ఈ సందర్శన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రాకేష్, అత్తర్, రాజేష్, రిషిల్, మనోజ్, విక్కీ, ఆదిత్య, విలేకరులు, తదితరులు పాల్గొన్నారు. **వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ఆదిత్యరెడ్డి** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ డాక్టర్ పట్లోళ్ల ఆదిత్యరెడ్డి బుధవారం నాడు బీరంగూడలోని శ్రీ బాలాజీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. వివేక్ రెడ్డి, మీనా దంపతులను ఆశీర్వదిస్తూ, వారికి కొత్త జీవితం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ వివాహం అనేది ఇద్దరి మధ్య కేవలం బంధం మాత్రమే కాకుండా, రెండు కుటుంబాల మధ్య సాన్నిహిత్యానికి నిదర్శనం. మీరు జీవితాంతం ప్రేమగా, అనురాగంగా కలిసి ఉండాలి అని నూతన దంపతులకు ఆశీర్వచనం అందించారు. వివాహ మహోత్సవంలో పలువురు అతిథులు, బంధువులు, స్నేహితులు, రాకేష్, అత్తర్, రాజేష్, రిషిల్, మనోజ్, విక్కీ, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ బోనాల పండగకు హాజరైన మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

**హన్మకొండ జులై 30(పిసిడబ్ల్యు న్యూస్):** శ్రావణ మాసంలో గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా సంతోష దాయకమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. 54 వ డివిజన్ పోచమ్మ కుంటలో బుధవారం రోజున కుమ్మరి సంఘం నిర్వహించిన బోనాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని తెలంగాణలో ఆనవాయితీగా బోనాల కార్య క్రమాన్ని నిర్వహించు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు సోదా కిరణ్, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, సంఘం నాయకులు కందికొండ వేణుగోపాల్, పైడిపాల అశోక్, శ్రీను, జనార్దన్, సదానందం నాయకులు కేశోజు ప్రణయ్, శ్రీధర్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.







# నూతన వధూవరులకు శుభాకాంక్షలు

**సంగారెడ్డి ప్రతినిధి జూలై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గం ఆర్సీపురం పట్టణానికి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు కుమార్ సోదరి మమత, సాయి కిరణ్ వివాహం బీరంగూడలోని శ్రీ బాలాజీ గార్డెన్స్ లో హాజరై నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశాను. పటాన్చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామనికి చెందిన సంగన్నగారి స్వరూప కూతురు దుర్గా రజినీకాంత్ ల వివాహం నందిగామ స్నేహ ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశాను. శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీస్ పెట్ టౌన్ కి చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తలారి రవి సోదరుని కుమారుడు రాజేష్ మనీష ల వివాహం భానూర్ బద్ధం సురేందర్ రెడ్డి గార్డెన్స్ లో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం.....

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**





**గంగాధర, 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండిలో రేషన్ కార్డు కలిగి ఉండాలన్న ప్రతి పేదోడి కళను సాకారం చేస్తూ చొప్పదండి మండలంలోని SRR ఫంక్షన్ హాల్లో 4 వేలకు పైగా రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.

## తాటి చెట్టు పై నుండి జారిపడిన పొన్నం తిరుపతి గౌడ్‌కు తీవ్ర గాయాలు పరిస్థితి విషమం...



**రామడుగు,జూలై 30(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామానికి చెందిన పొన్నం తిరుపతి గౌడ్ (48) తన వృత్తిలో భాగంగా బుధవారం తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి కింద పడిపోయాడు. సంఘటనలో అతడి తలకు, మోకాలుకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు చెట్లపైకి ఎక్కి తాటి కల్లు కాచే తిరుపతి బుధవారం ఉదయం కూడా తన పనిలో నిమగ్నమయ్యాడు. తాటి చెట్టు ఎక్కుతుండగా కాలు జారి సుమారు 25 అడుగుల ఎత్తు నుంచి కిందపడిపోయాడు. అతడి అరుపులు విన్న తోటి గీత కార్మికులు అక్కడికి పరుగెత్తి తక్షణమే జిల్లా కేంద్రంలోని హాస్పిటల్‌కు తరలించారు. కుటుంబంలోని ఒకే ఆదాయ మార్గంగా ఉన్న తిరుపతి గౌడ్ గాయాల వల్ల ఇప్పుడు ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు, ప్రభుత్వం ద్వారా తిరుపతికి అవసరమైన వైద్య సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# సైనిక్ స్కూల్లో పదవీ విరమణ మహోత్సవం

**● ముఖ్య అతిధిగా డిప్యూటీ సెక్రెటరీ డి.ఎస్ వెంకన్న ● సైనిక పాఠశాల ప్రిన్సిపాల్ గట్ల సురేందర్**





**నర్సంపేట, జులై 30(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఉప్పలయ్య పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు సభ కు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్. వెంకన్న, డిప్యూటీ సెక్రెటరీ, గురుకులం, హైదరాబాద్ విచ్చేసి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఒక మారుమూల గ్రామంలో జన్మించిన ఉప్పలయ్య ఒక అత్యుత్తమ సైనిక పాఠశాల ప్రిన్సిపల్ స్థాయికి ఎదగడం చాలా గర్వించాల్సిన విషయమని,విద్యార్థులు ఉప్పలయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని లక్ష్యం కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా తన 22 సంవత్సరాల సర్వీసులో ఎక్కువ కాలం ఆదిలాబాద్ మారుమూల గ్రామాల్లో పనిచేసి ఎందరో పేద గిరిజన విద్యార్థుల ను అత్యుత్తమంగా మార్చారని, నేటి ఉపాధ్యాయులు ఉప్పలయ్య ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు అంకిత భావంతో సేవలందించాలని తెలియజేశారు, సమావేశానికి హాజరైన హరి సింగ్, ఆర్‌సిఓ ములుగుబీ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ ఎటునా గారం నారాయణ నాయక్ ప్రిన్సిపల్ రెడ్యాలా సంగీత్ సాగర్ ప్రిన్సిపాల్ నర్సంపేట కుమార్, రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్ గురుకుల ఉపాధ్యాయ సంఘం నాయకులు ముత్తయ్య, తిలక్, బాలు మహేంద్ర మరియు బంధుమిత్రులు ఉప్పలయ్య రిటైర్మెంట్ సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిం చారు. చివరగా కళాశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ,అతిథు లు పదవి విరమణ పొందిన ప్రిన్సిపాల్ ఉప్పలయ్య ని సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం వారి విద్యా అభివృద్ధికి తోడ్పడుదాం: సబ్ ఇన్ స్పెక్టర్ రాములు



**హైదరాబాద్,జులై 30(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా రాచకొండ పోలీస్ కమీషనర్ జి. సుధీర్ బాబు ఆదేశాల మేరకు రాచకొండ యస్.ఓ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి. యం.డి. షాకీర్ హుస్సేన్ సూచనల మేరకు రాచకొండ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం యస్.ఐ.లు కె. రాములు, యం.డి. ఖలీల్ అహ్మద్, మహేశ్, ఎల్.బి.నగర్ చైల్డ్ లైన్ వర్కర్ ఆధ్వర్యంలో యల్.బి. నగర్ లో వాసవి ఆనంద నిలయం భవన నిర్మాణ కార్మికులకు, మేస్త్రీలకు, కాంట్రాక్టర్లకు, సూపర్వైజర్లకు అవగాహనా సదస్సును నిర్వహించారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, వారి విద్యా అభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదం తో జరిగిన ఈ సదస్సులో రాచకొండ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సబ్ ఇనస్పెక్టర్ కె. రాములు మాట్లాడుతూ చైల్డ్ లేబర్ అంటే పిల్లలు చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పని చేయడం,చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పిల్లలు చేసే ఏదైనా పని చైల్డ్ లేబర్ అవుతుంది.సాధారణంగా 14 లేదా 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు పనిలో ఉంటే, అది చైల్డ్ లేబర్ అవుతుంది. 18 ఏళ్ల లోపు పిల్లలు చేసే ఏ పని అయినా, అది చాలా ప్రమాదకరమైనది గా పరిగణించబడుతుందని, చట్టవిరుద్ధంగా పిల్లలను పనిలో పెట్టుకోవడం వారిచే పనులు చేయించడం వలన మానసిక, శారీరక రుగ్మతలకు లోన అవుతారని, ఇది వారి ఆరోగ్యం, విద్య మరియు వారి శ్రేయస్సు పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వారి భద్రత మరియు అభివృద్ధికి హాని అవుతుంది. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే బాలకార్మిక వ్యవస్థను సమూలముగా కూకటివేళ్ళతో పెకలించి బాలల హక్కులను కాపాడటం, వారి భవిష్యత్తును నిర్మించడం, వారి అభివృద్ధికి పూలబాట వేయగలం, బాలకార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం 1986 ప్రకారం, 14 ఏళ్లలో పు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రమాదకర వృత్తులలో నియమించడం ఖచ్చితంగా నిషేధించబడిందని అన్నారు. ఈ అవగాహనా సదస్సుకు కార్యక్రమంలో 300 మంది కార్మికులు పాల్గొన్నారు.

# చిలుకొయలపాడులో రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిరోలు తహసిల్దార్ పున్నం చందర్**



**మహబూబాబాద్, జులై 30 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రామచందర్ నాయక్ నాయకత్వంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న ఆధ్వర్యంలో చిలుక్కొయాలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీరోల్ మండల తహసిల్దార్ పున్నం చందర్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ.. పేద ప్రజలకు రేషన్ కార్డు అనేది ఒక వరం లాంటిదని , గత ప్రభుత్వం ఇవ్వలేని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని అభివృద్ధిలో , సంక్షేమంలో ఈ ప్రభుత్వం ముందుందని అన్నారు .డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ నాయకత్వంలో డోర్నకల్ నియోజవర్గంలో దాదాపు పదివేల రేషన్ కార్డు మంజూరు అయ్యాయని దీంతోపాటు అర్హులైన వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు . గత ప్రభుత్వంలో పేద ప్రజలు రేషన్ కార్డు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురయ్యారు . ఈ సందర్భంగా రేషన్ కార్డు పొందిన ప్రతి ఒక్కరు సంతోషంగా హర్షం వ్యక్తం చేశారు . రేషన్ కార్డు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని దీనివల్ల సంక్షేమ ఫలాలు లభిస్తాయని కావున రేషన్ కార్డు లేనివాళ్లు ప్రతి ఒక్కరూ అప్లై చేసుకుని కార్డును పొందాలని సూచించారు . ప్రతి ఒక్క పేద , నిరుపేద ప్రజలు సీఎం రేవంత్ రెడ్డికి , రామచంద్రనాయక్ కు రుణపడి ఉంటారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, సీరోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లికరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు భానోత్ వీరన్న, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఎండి యాకూబ్ పాషా, గ్రామ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు .

# మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్‌నీ ప్రారంభించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్



**మహబూబాబాద్ జిల్లా జూలై30(పి.సి.డబ్ల్యూ న్యూస్):** పోలీస్ శాఖకు చెందిన మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, బుధవారం రోజున అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకుముందు జిల్లా స్థాయిలో ప్రాంతీయ ప్రయోగశాల (Regional Laboratory) అందుబాటులో లేకపోవడం వల్ల దర్యాప్తు ప్రక్రియలో కొన్ని పరిమితులు ఉండేవి. ఇప్పుడు మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ అందుబాటులోకి తెచ్చిన సందర్భంగా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి మరింత సమర్థవంతంగా, వేగవంతంగా నేర పరిశోధనలు చేయడం సాధ్యమవుతుంది అని తెలిపారు.



**మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ముఖ్య లక్షణాలు: ఆన్-సైట్ ఆధారాల సేకరణ:** నేర స్థలాలకు వెంటనే చేరుకుని, ఆధారాలను తక్షణమే సేకరించడానికి వీలుగా ఈ వ్యాన్ రూపొందించబడింది. **మెరుగైన దర్యాప్తు:** సంఘటన స్థలంలోనే ప్రాథమిక ఫోరెన్సిక్ పరిశోధనలు చేయడం. సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌తో కమ్యూనికేషన్ లింక్‌లు ఏర్పాటు చేయడం ద్వారా రియల్ టైమ్ డేటా మార్పిడి మరియు నిపుణుల మార్గదర్శకత లభించగలదు. ఈ వ్యాన్ ద్వారా నేర దర్యాప్తులో వేగం, ఖచ్చితత, మరియు న్యాయపరమైన ఆధారాల సమ కూర్పులో నాణ్యత మెరుగవుతుంది. ప్రజల రక్షణకు ఇది ఒక ముందడుగు అని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు. డిసిఆర్బి సిఐ సత్యనారాయణ ఆర్ ఐ భాస్కర్, ఫింగర్ ప్రింట్ ఎస్ఐ శివ కుమార్ ఉన్నారు.

# విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ కల్పించాలి

**● విద్యార్థులను పట్టించుకోని ప్రభుత్వాలు**

**● చింతం సిద్దు మాదిగ ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు**



**నర్సంపేట, జులై 30(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట బస్ డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం ఎం ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధూ మాదిగ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత బస్ పాస్ కల్పించాలి. జిల్లాలోని చదువుకునే విద్యార్థులు ఎక్కువగా పేదరిక కుటుంబాలకు చెందినవారు ప్రభుత్వం వారి వారి పార్టీల మేలు కొరకై ఎన్నో రకాల పథకాలు బడ్జెట్ల మాట్లాడుతున్నారు తప్ప విద్యార్థులను పట్టించుకునే సందర్భం లేకుండా పోయింది వరంగల్ జిల్లాలోని ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి బస్సు ప్రయాణం ద్వారా చదువుకునే విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు వారికి ఉచిత బస్ పాస్ కల్పించాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు ప్రశాంత్ శ్రీకాంత్ ప్రణయ్ నవీన్ దుర్గాలు పాల్గొన్నారు.

# పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జులై 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కవ్వం తిరుపతి(లడ్డు) , కవ్వం మధు తండ్రి గారైన కవ్వం రాజమల్లు అనారోగ్యం తో మృతి చేందగా వారి భౌతిక కాయనికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండల కేంద్రనికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది కొత్తకొండ మల్లేశం అనారోగ్యం తో మృతి చేందగా వారి భౌతిక కాయనికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారల కోసం ఐదు వేల(5,000/-) రూపాయలు ఆర్థిక సహాయం చేసి అనంతరం జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం.

# ముదిరాజ్ ఐక్యవేదిక సంఘం అభివృద్ధికి తోడ్పడతా: బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జులై 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక నాయకులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రామంతపూర్ లో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి స్థలము కేటాయించాలని బండారి లక్ష్మారెడ్డి కి తెలిపారు. ముదిరాజ్ ఐక్య వేదిక సంఘం తరపున దేవాలయ నిర్మాణం చేపడతామని శాసనసభ్యులు బండా లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారని, ప్రభుత్వం తరపున స్థలము కేటాయించేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక అధ్యక్షుడు కొంపల్లి ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పీసరి శంకర్, ఉపాధ్యక్షులు కే. చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి కల్మకాల లింగం, సలహాదారుడు బి. స్వామి, సెక్రెటరీ జి.ప్రవీణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ వేదికగా పేద ప్రజలకు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యం

**● రాజ్ మహమ్మద్ జాన్ బి మెమెరీరియల్ ట్రస్ట్ -రుద్రంపూర్ వారి సౌజన్యంతో**

**ఖానాపూరం, జులై 30(పీసీడబ్ల్యూ న్యూస్):** 15 తేదీ రోజున శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ ఖమ్మం మరియు యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు మెగా ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ లో 200 లకు పైగా పేదవారు ఉచిత సేవలను పొందారు. దానిలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకోన్న వారిలో ఏడుగురికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం గర్వించదగ్గ విషయం. 30-07-2025 రోజున కంటి ఆపరేషన్ పొందిన పేదవారు బుదరావుపేట బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ ఆవరణలో స్కూల్ యాజమాన్యానికి మరియు రాజ్ మహమ్మద్ జాన్ బి మెమెరీరియల్ ట్రస్ట్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవకు సహకరించిన ఆసుపత్రి వైద్య సిబ్బందికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

● గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్‌లో ఆన్లైన్‌లో నమోదు చేయాలి ● ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలి ● లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలి ● ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి ● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, జూలై.30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, వివిధ మండలాల ఎం పి డి ఓ లు, పి డి హౌసింగ్, ఏ ఇ లు, మునిసిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి కనిపించేలా క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ఒక్కో మండలం వారీగా పై అంశాల అమలు, సాధించిన ప్రగతి గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంలో అలసత్వము వహించ రాదని, క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశంతో పని చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన పురోగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, వారికి ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరు అయి సాంక్షన్ ఉత్తర్వులు యిచ్చిన ఇండ్లలో లబ్దిదారులు త్వరగా మార్కింగ్ చేసుకొని బేస్ మెంట్ స్టార్ట్ చేసి పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సుముఖంగా లేని లబ్దిదారుల నుండి లిఖిత పూర్వకంగా తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు జాబితా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన నూతన మార్గదర్శకాలను పాటిస్తూ, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉన్నవో, స్థానిక శాసనసభ్యులు, కమిటీ సభ్యుల తో మాట్లాడి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. **సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ లు గ్రామ పంచాయతీలలో సిబ్బందితో డ్రై డే యాక్టివిటీస్, రోజు వారీగా సమీక్షలు నిర్వహించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని అన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా చూడాలని, కలెక్టర్ అన్నారు.ఎం.పి.డి.ఓ లు, స్థానిక తహసిల్దార్ లు స్థానిక హాస్టళ్ళను, పాటశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంట వండే విధానంపై, చుట్టూ పరిసరాల పరిశుభ్రతపై, విద్యార్థుల ఆరోగ్య పరిస్తితులపై అభ్యసన సామర్థ్యాలపై ఒకటికి రెండు సార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రత్యేక అధికారులకు నివేదికలు పంపలన్నారు.విపత్తు నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకొని సంసిద్ధంగా ఉండాలి జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు, సమన్వయంతో ముందు జాగ్రత్త చర్య లు చేపట్టాలని అందుకు సంబందించిన ప్రణాలికలతో సంసిద్దంగా ఉండాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జెడ్.పి.సీ ఈ ఓ పురుషోత్తం, వివిధ మండలాల ఎం.పి.డి.ఓ లు, హౌసింగ్ డి.ఈ, ఎ.ఈ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి కాజీపేట దర్గా ఉత్సవాలకు రావాల్సిందిగా కోరిన దర్గా పీఠాధిపతి, ఎమ్మెల్యేలు..





**వరంగల్, జూలై 30(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆగష్టు నెల 21.22.23.తెది లొ జరగబొయె కాజీపేట్ దర్గా సయ్యద్ షా అఫ్జల్ బియాబాని ఉర్సు ఉత్సవాలకు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ రోజు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , రేవూరి ప్రకాష్ రెడ్డి , కే ఆర్ నాగరాజు. మరియు కాజీపేట దర్గా పీఠాధిపతి. సయ్యద్ ఖుస్రో పాషా. ముఖ్యమంత్రి ని కాజీపేట ఉర్సు (సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా)ఉత్సవాలకు ఆహ్వానించారు.

# 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు వన మహోత్సవమ్








**హన్మకొండ జులై 30(పిసిడబ్ల్యు న్యూస్):** 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు వన మహోత్సవమ్ 2025 మొక్కల పంపిణీ కార్యక్రమము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్ హాజరైనారు ముఖ్య అతిథి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చెట్లు మనకు ప్రాణ వాయువునిస్తాయని అంతేకాకుండా నీడను పండ్లు పూలను అనేక పక్షులు, క్రిమి కీటకాలకు ఆవాసముగా ఉపయోగపడతాయని కాబట్టి చెట్లను పెంచాలని తెలిపినారు అంతేకాకుండా ఈనాటి సాంకేతిక యుగంలో మానవ స్వార్థంతో భూమిపై ఉన్న అనేక సహజ వనరులను విచ్చల విడిగా వినియోగిస్తూ అడవులను నరికి వేయడం వలన వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్ పెరిగి క్లోరోఫ్లోరో కార్బన్ల వలన ఉష్ణోగ్రతలు పెరిగి రుతు చక్రము తలకిందులై అకాల వర్షాలు భూకంపాలు ప్రకృతి విపత్తుల ఏర్పడి మానవ జీవనమే కాకుండా పశు పక్షాదులు క్రిమి కీటకాలకు ప్రమాదం ఏర్పడి జీవించలేని పరిస్థితులకు కారణమవుతున్నామని అందుకు ఏకైక పరిష్కారము చెట్లను పెంచడమే అని విద్యార్థులకు ఉద్బోధించినారు అంతే కాకుండా విద్యార్థులు క్రమ శిక్షణతో క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యతో పాటుగా ఏర్పరుచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడి ఆయా రంగాలలో స్థిరపడాలని తెలిపినారు ఇటువంటి మంచి కార్య క్రమంలో భాగస్వామిని అయినందుకు చాలా సంతోషంగా ఉందని అందుకు పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారామ్ కర్ణకి అభినందనలు తెలిపినారు ముఖ్య అతిథి కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా అటవీ విధ్వంసం వలన ఏర్పడుతున్న ప్రకృతి విపత్తులకు చెట్లు నాటడమే పరిష్కారమని ప్రతి సంవత్సరమ్ సుజాత విద్యానికేతన్ పాఠశాల యాజమాన్యం మొక్కలను విద్యార్థులచే నాటించి వాటిని సంరక్షించడం చాలా గొప్ప కార్యక్రమము అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా జూలై ఆరో తారీఖున అమ్మ పేరుతో మొక్కను నాటాలని 10 కోట్ల మొక్కలను దేశ వ్యాప్తంగా నాటించడం జరిగినదని విద్యార్థులు కూడా చెట్లను నాటి ప్రకృతిని కాపాడాలని కోరినారు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో హరిత పేరుతో ప్రతి సంవత్సరము 1000 మొక్కలను విద్యార్థులు తల్లిదండ్రులకు పంపిణీ చేసి పెంచుతున్నామని ఇప్పటి వరకు సుమారు 30 వేల మొక్కలను గ్రామంలో పబ్లిక్ ప్రదేశాల్లో దేవాలయాలు చర్చిలలో చుట్టుపక్కల గ్రామాల్లో నాటించడం జరిగినదని ఇందుకుగాను పర్యావరణ మిత్ర అవార్డు మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం చేతుల మీదుగా మరియు పర్యావరణ మిత్ర ప్లస్ ప్లస్ అవార్డు ఆరు జాతీయ స్థాయిలో అవార్డులు తీసుకోవడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఐదుగురు కేంద్ర మంత్రులు ఇద్దరు గవర్నర్లు చే జాతీయ రాష్ట్ర స్థాయి అవార్డులు తీసుకోవడం జరిగినదని విద్యార్థులు చెట్లను అమ్మ పేరుతో నాటాలని ఇకముందు కూడా ఈ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థులకు విద్యతో పాటు జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి సంస్కారవంతమైన నడవడికను అలవర్చు కోవడానికి ప్రతి సంవత్సరము అనేక పాఠ్య కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు అనంతరము పాఠశాల ఆవరణలో అతిథులచే మొక్కలు నాటించడం ఉపాధ్యా యులు మరియు విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫసి అహ్మద్ ఖాన్‌ను పరామర్శించిన గులాం అహ్మద్



**కరీంనగర్ టౌన్ జూలై 30(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కు చెందిన మాజీ ఎంఐఎం పార్టీ నాయకుడు, ప్రముఖ సీనియర్ సిటిజన్ ఫసి అహ్మద్ ఖాన్ ను, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పరామర్శించారు. కరీంనగర్ రాజకీయాల్లో కుర వృద్ధుడిగా, గత 40 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలకు, కార్పొరేటర్ల అందరికీ చిరపరిచితుడైన ఫసి అహ్మద్ ఖాన్ అలియాస్ ఫసి బాయ్ అంటే తెలియని వారు ఉండరు. గత 25 సంవత్సరాల క్రితం గత ఎంఐఎం పార్టీలో నాడు జరిగిన రాజకీయపరమైన అంశాలు, కరీంనగర్ ఎంఐఎంలో నాడు చోటు చేసుకున్న పరిణామాలను గులాం అహ్మద్ అడిగి తెలుసుకున్నారు. ఫసి అహ్మద్ ఖాన్ గత కొన్ని నెలలుగా నడుము (డిస్క్) సంబంధిత, నరముల బలహీనత కారణంగా అనారోగ్యం బారిన పడ్డారు. కరీంనగర్ పట్టణంలో, హైదరాబాద్ లో ఎక్కడ ఏపార్టీ సమావేశాలైన, ప్రత్యక్షమయ్యే ఫసి అహ్మద్ ఖాన్ అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితమయ్యారు. ఫసి అహ్మద్ ఖాన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందించారు.

# సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు




**హన్మకొండ జూలై 30(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబ శివరావు బుధవారం ఆకస్మికంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయపర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంద, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగశాయిపేట లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యాధికారులను, వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని తెలిపారు. అనవసరమైన శస్త్ర చికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని, వర్షాకాలంలో సాధారణంగా అంటు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, తీవ్రమైన నీళ్ల, బంక విరోచనాలు, జ్వరం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రత పాటించి కలుషితముగాని నీటిని ఆహార్నాన్ని తీసుకోవాలని తెలిపారు. అలాగే ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని, ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు పరీక్షలు, చికిత్సలు తీసుకోవాలని కోరినారు. సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఇల్లంద జిల్లా పరిషత్ హైస్కూల్లో టీచర్లకు "కిషోర రక్ష "కార్యక్రమం పై అవగాహన కల్పించినారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేటకు సంబంధించిన కొత్త బిల్డింగ్ కి కావాల్సిన స్థలం కొరకు ప్రయత్నం చేయడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, స్థానిక వైద్యాధికారులు, పాఠశాల సిబ్బంది, సీసీ నాగరాజు, వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# అందమైన చీర కట్టులో 50 ఏళ్ల సోనాలి



ఇండస్ట్రీకి ఎంతో మంది హీరోయిన్స్ వస్తుంటారు.. పోతుంటారు. కానీ కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండి పోతారు. కొందరు హీరోయిన్స్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు మూడు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. వారిలో సోనాలి బింద్రే ఒకరు అనడంలో సందేహం లేదు. ఈమె మధ్యలో సినిమాలను మానేసినా కూడా జనాలు ఈమెను మర్చి పోలేదు. ఈమె గురించిన వార్తలు ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా సోనాలి క్యాన్సర్‌తో పోరాటం చేసి గెలిచి నిలిచింది. దాంతో ఆమెను ఎంతో మంది ఆదర్శంగా తీసుకుని ఆరాధిస్తూ ఉంటారు, వయసు మీద పడ్డా కూడా క్యాన్సర్‌తో పోరాటం చేసి, తిరిగి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అరుదైన స్టార్ అంటూ ఈమె గురించి ఆమె సన్నిహితులు, అభిమానులు చెబుతూ ఉంటారు. సోనాలి బింద్రే అందమైన ఫోటో షూట్ అందమైన సోనాలి బింద్రే ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. సాధారణంగా హీరోయిన్స్ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేయడం కామన్‌గా చూస్తూ ఉంటాం. యంగ్ హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే, నడుము అందం చూపిస్తే ఖచ్చితంగా వైరల్ అవుతాయి. యంగ్ హీరోయిన్స్ చీర కట్టి నడుము అందం చూపించి, నాభి అందాలను చూపిస్తే నెటిజన్స్ ఆ ఫోటోలను తెగ వైరల్ చేయడం మనం చూస్తూ ఉంటాం. సీనియర్ హీరోయిన్స్ అలా స్కిన్ షో చేస్తే ఎబెట్టుగా ఉంటుంది. అలా చూపించినా కూడా చూసేందుకు ఆసక్తి చూపించరు. వారి వయసు తగ్గట్లుగా, వారి అందాన్ని చూపించినప్పుడు మాత్రమే ఆ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. 50 ఏళ్ల వయసులోనూ అదే అందం సోనాలి బింద్రే ఆ విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్నట్టు అనిపిస్తూ ఉంటారు. 50 ఏళ్ల సోనాలి బింద్రే రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తారు, ఎప్పటికప్పుడు ఆ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. శృతి మించకుండా అందమైన ఫోటోలను, అందంగా కనిపిస్తూ సోనాలి షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి సోనాలి బింద్రే తన చీర కట్టు ఫోటోలతో సర్ ప్రైజ్ చేసింది. పింక్ చీర కట్టులో సోనాలి అందమైన ఫోటోలను షేర్ చేశారు. 50 ఏళ్ల వయసులోనూ సోనాలి చాలా అందంగా ఉన్నారు అంటూ అభిమానులతో పాటు అంతా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ సీనియర్ హీరోలకు జోడీగా హీరోయిన్‌గా నటించేంత అందం సోనాలి సొంతం అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు

# రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త చిత్రం.. స్పెషల్ పోస్టర్ విడుదల



కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టితో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. "అన్ని తిరుగుబాటులకు యుద్ధరంగమే ఆధారం కాదు. కొన్ని విధిచేత ఎంపిక చేయబడతాయి, ఇది ఒక తిరుగుబాటుదారుని కథ" అంటూ ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుండగా, ఫార్చ్యూన్ 4 సినిమాస్ శ్రీకర స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. కాగా, రిషబ్ శెట్టి 'కాంతార' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి పనిచేయడం, అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించడం ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.

# విజయ్ దేవరకొండ.. కింగ్‌డమ్ నేడు విడుదల



విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.

# ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ



సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.

# గట్టి ప్లానింగ్ తో బెల్లంకొండ..?



బెల్లంకొండ శ్రీనివాస్ రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. యువ హీరోల్లో మాస్ ఇమేజ్ తెచ్చుకున్న బెల్లంకొండ శ్రీనివాస్ చేస్తున్న సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా తన వరకు ది బెస్ట్ ఇస్తున్నాడు. భైరవం తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ రెండు క్రేజీ సినిమాలతో వస్తున్నాడు. ఆ రెండు సినిమాలు కూడా రెండు డిఫరెంట్ స్టోరీస్ తో వస్తున్నాయి. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు.. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు సినిమా వస్తుంది. సాగర్ చంద్ర టాలెంటెడ్ డైరెక్టర్.. అతనితో బెల్లంకొండ చేస్తున్న సినిమా కూడా అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని టాక్. సినిమాలో హీరో ఒక పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో నటిస్తున్నాడు. ఈ సినిమా డిఫరెంట్ ట్రీట్మెంట్ తో వస్తుందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాతో పాటు కిష్కింధపురి చేస్తున్నాడు.ఈ సినిమాను కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో హర్రర్ నేపథ్యంతో ఈ సినిమా వస్తుంది. ఈ సినిమాపై కూడా బెల్లంకొండ బాబు సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడట. ఈ రెండు సినిమాల విషయంలో మేకర్స్ పర్ఫెక్ట్ ప్లాన్ తో వస్తున్నారని తెలుస్తుంది. కిష్కింధపురి సినిమాలో అనుపమ హీరోయిన్ గా నటిస్తుంది. టైసన్ నాయుడులో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ హీరోయిన్ గా చేస్తుంది. ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ .. బెల్లంకొండ శ్రీనివాస్ ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ పెట్టి ఆడియన్స్ ని అలరించాలని చూస్తున్నాడు. ఐతే ఫలితాలు కొన్నిసార్లు పాజిటివ్ గా ఉన్నా లేకపోయినా తన టార్గెట్ రీచ్ అయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదన్నట్టుగా ప్రయత్నిస్తున్నాడు శ్రీనివాస్. భైరవం తో మంచు మనోజ్, నారా రోహిత్ తో కలిసి పనిచేశాడు బెల్లంకొండ హీరో. ఫ్యూచర్ లో కూడా మల్టీస్టారర్ సినిమాలకు ఎప్పుడు రెడీ అన్నట్టు చెబుతున్నాడు. బెల్లంకొండ హీరో నుంచి రాబోతున్న ఈ రెండు సినిమాలు ఆడియన్స్ కి మంచి ట్రీట్ అందిస్తాయని తెలుస్తుంది. టైసన్ నాయుడు, కిష్కింధపురి ఈ రెండు కూడా రెండు డిఫరెంట్ కథలతో ఆడియన్స్ ని అలరించడానికి రెడీ అవుతున్నాయి. ఒక మాస్ హిట్ కొట్టి తన స్టామినా ఇది అని ప్రూవ్ చేసుకోవాలని బెల్లంకొండ హీరో ట్రై చేస్తున్నాడు. రాబోతున్న ఈ రెండు సినిమాలు బెల్లంకొండ హీరో కలని నిజం చేసేలా ఉన్నాయి. అదే జరిగితే బెల్లంకొండ మాస్ ఆడియన్స్ సూపర్ హ్యాపీ అని చెప్పొచ్చు.